జేఎన్‌టీయూలో జాతీయ స్థాయి వర్క్‌షాపు ప్రారంభం

రామగిరి, ఫిబ్రవరి 5: స్థానిక జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో డ్రోన్లపై రెండు రోజుల పాటు నిర్వహించే జాతీయ స్థాయి వర్క్‌షాపు సోమవారం ప్రారంభమైంది. సింగరేణి ఆర్జీ-3 ఇంజినీర్ ఎలీషా, ఆర్జీ-2 డీజీఎం ఎర్రన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కళాశాల పక్కనే 55 మెగావాట్ల సోలార్ ప్లాంటు ఉందని, దీని ప్లేట్లు మనుషులతో శుభ్రం చేయడం ఇబ్బందిగా ఉందని, డ్రోన్ల సాయం తో ఎలా క్లీన్ చేయాలో విద్యార్థులు పరిష్కారం చూపించాలన్నారు. దీనిపై ప్రయోగాలు చేసి ప్రాజెక్టులు చేపట్టాలన్నారు. నేడు దేశంలో వ్యవసాయంతోపాటు దేశ సరిహద్దుల్లోనూ కాపలాకు డ్రోన్లను ఉపయోగిస్తున్నారని చెప్పారు. దీనిపై వర్క్‌షాపు ద్వారా విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సింగరేణి అధికారులు ఇచ్చిన అవకాశాన్ని విద్యార్థులు ఛాలెంజ్‌గా తీసుకొని సోలార్ ప్లేట్ల క్లీనింగ్ సమస్యపై మూడు బ్యాచ్‌లుగా ఏర్పడి పరిష్కారం చూపాలని ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి సూచించారు. ఈ వర్క్‌షాపులో స్పేస్ చేజ్ సంస్థ డ్రోన్ల వినియోగం, అసెంబ్లింగ్, ఎగురవేయడంపై ప్రయోగాత్మకంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. రెండు రోజుల్లో 25 డ్రోన్లను తయారు చేసి ఎగురవేయనున్నారు. సూపరింటెండెంట్ రవికుమార్, స్పేస్ చేజ్ డైరెక్టర్ పీయూష్ ఝా, టీం సభ్యులు హర్వరీ దినేశ్ తక్కరి, హేమంత్ ఉత్కృష్ట్ కుమార్ ఝా, ఫ్యాకల్టీ సలహాదారు స్వప్న, కో-ఆర్డినేటర్స్ ఈశ్వర్, హర్షిత, సిరిసిల్ల, హైదరాబాద్‌కు చెందిన మెకానికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే వార్షిక లక్ష్యం

యైటింక్లయిన్ కాలనీ : మాట్లాడుతున్న జీఎం

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 5 : సింగరేణి సంస్థ ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-1 ఉద్యోగుల సమష్టి కృషితోనే వార్షిక లక్ష్యం ముందస్తుగా సాధించామని ఆర్జీ-3 జీఎం ఎన్ సుధాకర్ రావు పేర్కొన్నారు. ప్రాజెక్టు కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. 2023-24 ప్రాజెక్టు వార్షిక లక్ష్యం 30లక్షల టన్నులు 55 రోజులు ముందుగానే సాధించడం అభినందనీయమన్నారు. ప్రాజెక్టులో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పని చేసినప్పుడు సాధించలేనిదంటూ ఏమి ఉండదనే దానికి ఇదే నిదర్శనమని చెప్పారు. ప్రధానంగా వార్షిక లక్ష్య సాధనలో ముందస్తు ప్రణాళికలు, రోజువారీ లక్ష్యాలు, బొగ్గు ఉత్పత్తికి అనుగుణంగా పని స్థలాల నిర్మాణం, యంత్రాల పని గంటలు పెంచడంతోపాటు, ఉద్యోగుల సమర్థత ఎంతో ఉందని ప్రశంసించారు. మరో మూడేళ్లపాటు ప్రాజెక్టు బొగ్గు ఉత్పత్తికి ఏ లోటు లేదని తెలిపారు. ప్రాజెక్టు విస్తరణకు అనుగుణంగా యాజమాన్యం అవసరమైన స్థలాల విస్తరణపై దృష్టి సారిస్తూ డీడీఎంఎస్ అనుమతులు తీసుకుంటుందని చెపపారు. ఇదే స్ఫూర్తితో ఉద్యోగులు మరిన్ని లక్ష్యాలను సాధించి సంస్థలో ఆదర్శవంతమైన ప్రాజెక్టుగా నిలువాలని ఆకాంక్షించారు. విలేకరుల సమావేశంలో ప్రాజెక్టు అధికారి ఎన్ రాధాకృష్ణ, మేనేజర్ ఉదయ్‌హరిజన్, ప్రాజెక్టు ఇంజినీర్ ఆర్ శ్రీనివాస్, సంక్షేమ అధికారి సాయికృష్ణ, కార్మిక సంఘాల నాయకులు గడ్డం తిరుపతి, డీ తిరుపతి రావు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారులు అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 5: పంచాయతీల ప్రత్యేకాధికారులు అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా సేవలందించాలని పెద్దపల్లి కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో స్పెషలాఫీసర్లతో సమావేశమయ్యారు. గ్రామ పంచాయతీల విధులు, నూతన పంచాయతీ రాజ్ చట్టం తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపు, అభివృద్ధి పనులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాకు ప్రాధాన్యమివ్వాలన్నారు. గ్రామాల్లో అధికంగా చెత్త పోగయ్యే స్థలాలను వల్నరబుల్ ప్రదేశాలుగా గుర్తించి ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. ఇంటింటికీ తాగునీరు అందేలా చూడాలన్నారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ తాగునీటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, డీఆర్‌డీవో శ్రీధర్, ఆర్‌డబ్ల్యూఎస్ పీఆర్, మిషన్ భగీరథ అధికారులు, ట్రైనర్లు, డీటీఎం సురేందర్, డీఎల్‌పీవో రాంబాబు, ఎస్‌బీఎం రాఘవులు, డీపీఎం రజాక్ ఉన్నారు.

ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యమివ్వాలి

అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ

హాజరైన అధికారులు

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 5 : ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణితో పెద్దపల్లి ఆర్డీవో నీహెచ్‌మధుమోహన్‌తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కమాన్‌పూర్ మండలం జూలపల్లికి చెందిన జీ చంద్రమౌళి వారసత్వంగా వచ్చిన భూమిని ధరణిలో నమోదు చేయాలని, రామగిరి మండలం కల్వచర్లకు చెందిన చొప్పరి లక్ష్మి తనకు లొంకకేసారం శివారు సర్వే నంబర్ 80లో తనకున్న రెండే కరాలను ధరణిలో నమోదు చేసి, రైతు బంధు సొమ్ము జమ చేయాలని అర్జీలు ఇచ్చారు.. రామగుండం మండలం పీకే రామయ్య కాలనీకి చెందిన చెలికాని సంధ్య తన ఇంటికి విద్యుత్ మీటరు ఏర్పాటు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. స్పందించిన అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జాతరలో అనధికార హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు నిషేధం

రామగుండం మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్

కోల్‌సిటీ, ఫిబ్రవరి 5 : గోదావరిఖని సమ్మక్క, సారలమ్మ జాతరలో అనధికారిక హోర్డింగ్‌లు, ఫ్లెక్సీల ఏర్పాటు నిషేధించినట్లు రామగుండం మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్ తెలిపారు. ఈమేరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం వ్యాపారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఫ్లెక్సీల ప్రకటనలకు ప్రత్యామ్నాయంగా ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు చేసి ప్రచారం చేసుకోవచ్చని తెలిపారు. జాతరలో ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు చేసిన వారి నుంచి నగర పాలక సంస్థ ఏలాంటి రుసుం వసూలు చేయదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ధాతు శ్రీనివాస్, కన్నూరి సతీశ్, దొంత శ్రీనివాస్, శంకర్ నాయక్, కొమ్ము వేణు, రాజ్‌కుమార్, నాయకులు సలీం, సంజీవ్, గాదం నందు, నగునూరి రాజు, నీలం గణేశ్, సీఓసీ ప్రతినిధులు అశోక్ రావు, చొక్కారావు, వెంకటేశ్వర్లు, వాసంతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంతర్గాం : కొబ్బరికాయ కొడుతున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాకూర్

సమ్మక్క జాతర ఏర్పాట్ల పరిశీలన

అంతర్గాం/జ్యోతినగర్, ఫిబ్రవరి 5: గోలివాడ గోదావరి ఒడ్డున సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోమవారం పరిశీలించారు. నేల చదును పనులను ప్రారంభించారు. అమ్మవార్ల గద్దెల సమీపంలో ఎన్టీపీసీ తమ భూమిగా చేపడుతున్న సిమెంట్ స్తంభాలను ఎమ్మెల్యే బ్లేడ్ ట్రాక్టర్‌తో కూల్చివేశారు. కలెక్టర్ ఆదేశించినా ప్రహరీ నిర్మించడం సరి కాదన్నారు. జాతర ఏర్పాట్లకు సంబంధిత అధికారులతో పాటు ఎన్టీపీసీ పూర్తి సహకారం అందించాలన్నారు.

జాతర పనులపై సమీక్ష

సమ్మక్క జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో ఎన్టీపీసీ, సింగరేణి, ఆర్‌ఎఫ్‌సీఎల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతర సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏర్పాట్ల పురోగతిని తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా పనులు చేపట్టాలని సూచించారు. ఇక్కడ సింగరేణి ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, ఎన్టీపీసీ ఏజీఎం హెచ్‌ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్, మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, కమిషనర్ నాగేశ్వర్‌రావు, అంతర్గాం తహసీల్దార్ రామ్మోహన్ రావు, ఎంపీడీవో యాదగిరి, సమ్మిరెడ్డి, ప్రత్యేక అధికారి స్వరూపరాణి, కార్యదర్శి స్రవంతి, ఆర్‌ఎఫ్‌సీఎల్ అధికారులుఉన్నారు.

ఓపెన్ డ్రైనేజీ పనుల ప్రారంభం

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్రవరి 5: రామగుండంలోని 20వ డివిజన్‌లో ఎన్టీ కాలనీలో చేపట్టనున్న ఓపెన్ డ్రైనేజీ పనులను సోమవారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు. ఇక్కడ మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నాయకులు ఉన్నారు.

'కుష్టువ్యాధి'పై అవగాహన పెంచుకోవాలి

ఎలిగేడు, ఫిబ్రవరి 5: కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణపై అవగాహన పెంచుకోవాలని మండల వైద్యాధికారి నిస్సీక్రిస్టినా ప్రజలకు సూచించారు. సోమవారం సుల్తాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరీ దేవి, డీపీఎంవో ప్రకాశ్‌రావు, హైస్కూల్ హెచ్ఎం నరేంద్రాచారి, ఆరోగ్య సిబ్బంది జ్యోత్స్న, వినయ, ఆశాలక్ష్మి ఉన్నారు.

కోర్టు వార్షికోత్సవం

ధర్మారం,ఫిబ్రవరి5: నంది మేడారంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పడి ఏడాదైన సందర్భంగా అడ్వకేట్లు సోమవారం సంబురాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కోర్టు ఏర్పాటుకు కృషి చేసిన హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ పొనుగోటి నవీన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నారా అశోక్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకారి రాజేశం, కోశాధికారి ఎంపల్లి ప్రకాష్, జాయింట్ సెక్రటరీ నూనె సత్యనారాయణ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ భీమరాపు సంపత్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

CHANGE OF NAME
I, DAMARAPALLI MOGILI S/o DANEPALLI RAJAMALLU, R/o: Plot No: 344, Indiramma P.K. Ramaiah colony, NTPC, Ramagundam mandal, Peddapalli dist. TS, have changed my name as DANEPALLI MOGILI S/o. DANEPALLI RAJAMALLU for all purpose.

CHANGE OF NAME
★Suthari Sampath Kumar, S/o. Mallaiah, H.No. 1-65, Thangallapally Vill & mdl, Rajanna Sircilla Dist. my Name was changed as SUTHARI SAMPATH KUMAR REDDY.
NTK-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

రైల్వే కార్మికుల పక్షపాతి ఏఐఆర్ఎఫ్

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్రవరి 5: రైల్వే కార్మికుల సంఘటిత కోసం ఏర్పడిన ఆల్ ఇండియా రైల్వేమేన్స్ ఫెడరేషన్ (ఏఐఆర్ఎఫ్) కార్మికుల పక్షపాతిగా ముందుకు సాగుతున్నదని ఫెడరేషన్ జాతీయ కోశాధికారి, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సీహెచ్ శంకర్‌రావు అన్నారు. ఏఐఆర్ఎఫ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం రామగుండంకు వచ్చిన ఆయన రైల్వేస్టేషన్ ఏరియాలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. రైల్వే సంస్థలో నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శి పిల్లల మర్రి రవీందర్, జోనల్ అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్,రామగుండం బ్రాంచీ చైర్మన్ రామారావు, కార్యదర్శి ఓవై స్వామి, నాయకులు రజనీకాంత్, ఆనంద్, మోజెస్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

బ్యాంకు వివరాలు చెప్పద్దు

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి5: విద్యార్థులు వ్యక్తిగత, బ్యాంకు ఖాతాల వివరాలు ఎవ్వరికీ చెప్పవద్దని ఎస్ఐ శ్రీనివాస్ సూచించారు. కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు సోమవారం పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అపరిచితులు ఫోన్ చేస్తే ఎట్టిపరిస్థితుల్లో ఓటీపీ నంబర్ చెప్పవద్దని, అనుమానిత లింక్‌లను ఓపెన్ చేయవద్దని చెప్పారు. ఇక్కడ ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్ ఉన్నారు.

ఇప్పలపల్లిలో కళాజాత

ముత్తారం, ఫిబ్రవరి5: ఇప్పలపల్లి లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులు సోమవారం కళాజాత నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ఆటపాటలతో ప్రజలకు వివరించారు.

జాతర వేలం పాట

జూలపల్లి, ఫిబ్రవరి 5: అబ్బాపూర్ పోశమ్మ గుట్టల వద్ద సమ్మక్క సారక్క జాతరలో దుకాణాల ఏర్పాటుకు యాదవ సంఘ భవనంలో సోమవారం వేలం పాడారు. దీని ద్వారా రూ. 70,150 ఆదాయం వచ్చినట్లు కమిటీ చైర్మన్ పసూనూటి శ్రీనివాస్ వెల్లడించారు. ఇక్కడ నాయకులు బొడిగె లక్ష్మినారాయణ, గాండ్ల చంద్రయ్య, గొడిశెల ధర్మయ్య, కత్తెర్ల వెంకటి, కత్తెర్ల రాజేశం, గాండ్ల రాజు, జంగిలి మల్లయ్య, పసునూటి రాజిరెడ్డి, బొమ్మనవేని కొమురయ్య, తీగుల్ల మల్లారెడ్డి, తొంటి బీరయ్య ఉన్నారు.

సమ్మె వాల్‌పోస్టర్ విడుదల

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్రవరి 5: ఈ నెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె పోస్టర్‌ను రామగుండంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ నాయకులు విడుదల చేశారు. ఇక్కడ సీఐటీయూ నాయకులు భిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి, తుంగ పిండి మల్లేశ్, ఎం రామా చారి, టీ రవీందర్, హమాలీ సంఘం నాయకులు ఉన్నారు. ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో ప్రచారం చేశారు.

యైటింక్లయిన్ కాలనీ : షావల్ యంత్రాల వద్ద అధికారులతో జీఎం

గనుల్లో మల్టీ డిపార్ట్‌మెంటల్ టీం పర్యటన

గోదావరిఖని, ఫిబ్రవరి 5: సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీడీకే-11వ గనిలో మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం నిర్వహించారు. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి సీఎండీ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులపై మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆర్జీ-1 సంస్థ పురోభివృద్ధికి సాధించాల్సిన అంశాలను వివరించారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణిలోని గనుల పనితీరును గురించి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్జీ-1కు నిర్దేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవాల్సిన ప్రణాళికను వివరించారు. కార్యక్రమంలో కమిటీ అధికారులు ఎస్‌వోటు జీఎం రామ్మోహన్, ఇంజినీర్ రామ్మూర్తి, ఏజీఎం లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, అమరేందర్ రెడ్డి, చిలుక శ్రీనివాస్, మేనేజర్ నెహ్రూ, ఆరెల్లి పోచం, రాందాసు, సంపత్, మల్లేశ్, క్రాంతి, రాజన్న, రవీందర్ పాల్గొన్నారు.

వీకేపీ గనిలో మల్టీడిపార్టుమెంట్ టీం పర్యటన

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 5 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 పరిధిలోని వకీలుపల్లి భూగర్భ గనిలో మల్టీడిపార్టుమెంట్ కమిటీ సోమవారం పర్యటించింది. ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణతోపాటు కమిటీ సభ్యులు గనిలో పని చేస్తున్న ఉద్యోగులతో మాట్లాడారు. 2024-25 వార్షిక ఉత్పత్తిపై సమీక్షించి పలు సూచనలు చేశారు. పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు అనుగుణంగా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఉద్యోగులకు పవర్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు.

నూతన షావల్స్ ప్రారంభం

సింగరేణి సంస్థ ఆర్జీ-2 పరిధిలోని ఓసీపీ-3 ప్రాజెక్టులో ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ సోమవారం నూతన షావల్‌ను ప్రారంభించారు. కృషి భవన్‌లో 4.63కోట్ల వ్యయంతో నూతనంగా కొనుగోలు చేసిన 6.5 క్యూబిక్ మీటర్ల రెండు షావల్ యంత్రాలకు పూజలు చేసి ప్రారంభించారు. యాజమాన్యం ఓసీపీ-3ని మెగా ప్రాజెక్టుగా గుర్తించి అందుకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పెంపొందించడానికి భారీ యంత్రాలను సమకూర్చుతుందని తెలిపారు. వేర్వేరుఆ నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో వీకేపీ ఏజెంట్ కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏఐటీయూసీ కార్యదర్శి జిగురు రవీందర్, ఓసీపీ-3 ఏజెంట్ మధుసూదన్, మేనేజర్ భరత్ కుమార్, ఇన్‌చారిజ ఎస్‌వో టు జీఎం బచ్చ రవీందర్, డిపార్టుమెంట్ టీం సభ్యులు నర్సింహారావు, డీజీఎం(ప) రాజేంద్రప్రసాద్, ఐఈడీ మురళీకృష్ణ, ఫైనాన్స్ డీజీఎం వెంకటరాంచంద్ర, గని మేనేజర్ రవికిరణ్, ఇంజినీర్ చంద్రశేఖర్, సంక్షేమాధికారి ఓంకారి బాబు, సెక్యూరిటీ షరీఫ్ మహమ్మద్, పిట్ సెక్రటరీ బొంత రాజు, రాజయ్య, బేస్ వర్క్‌షాప్ ఈఈ రాధాకృష్ణ, ఇంజినీర్ రాజాజీ పాల్గొన్నారు.

జీడీకే-11వ గనిపై గుండె వ్యాధుల నిర్ధారణ శిబిరం

గోదావరిఖని, ఫిబ్రవరి 5: సింగరేణి ఆర్జీ-1 జీడీకే-11వ గనిపై గుండె వ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ సందర్శించి పరీక్షలు చేయించుకున్నారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఈ శిబిరంలో అందరు వైద్య పరీక్షలు చేయించుకొని, వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం రామ్మోహన్, ఇంజినీరు రామ్మూర్తి, ఏజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, ఇంజినీర్ రాజన్న, గని ఏజెంట్ చిలక శ్రీనివాస్, మేనేజర్ నెహ్రూ, డాక్టర్లు సుమన్, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినికి అభినందన

సుల్తానాబాద్ రూరల్,ఫిబ్రవరి 5: సాంఘిక శాస్త్ర ప్రతిభా పోటీల్లో సత్తాచాటి రాష్ట్రస్థాయికి ఎంపికైన గర్రెపల్లి మోడల్ స్కూల్ టెన్త్ స్టూడెంట్ దాసరి శరణ్యను సోమవారం స్కూల్‌లో అభినందించారు. ప్రిన్సిపాల్ ఏరువ రఘునాథ్, ఉపాధ్యాయులు ఆమెకు జ్ఞాపికను అందించి సత్కరించారు. విద్యార్థిని ప్రోత్సహించిన టీచర్లు శ్రీనివాస్, ఫర్హిన్ ఆఫ్సర్, కుమారస్వామి, లక్ష్మణాచారిని ప్రశంసించారు.

చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 5: కాల్వశ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామ శివారు సర్వే నం. 805లోని దాదాపు ఐదెకరాల అసైన్డ్ భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా పట్టా చేయించుకున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొవాలని గ్రామానికి చెందిన దాసరి రమేశ్, చిలుముల పైడయ్య సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన కౌంజు కుమారస్వామి తన తల్లీ, తండ్రి మరణించినట్టు తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి పట్టా పొందాడని ఆరోపించారు.

మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు కన్నుమూత

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విజయరమణరావు, ఇన్‌సెట్లో బిరుదు రాజమల్లు(ఫైల్)

సుల్తానాబాద్, ఫిబ్రవరి 5 : పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు (74) సోమవారం తెల్లవారు జామున గుండెపోటుతో కన్నుమూశారు. పది రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేరారు. చికిత్స తర్వాత వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి తరలించారు. అయితే, సోమవారం తెల్లవారు జామున మరోసారి ఆయనకు గుండెపోటు రావడంతో హఠాత్తుగా కన్నుమూశారు. హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు సుల్తానాబాద్‌లోని తన నివాసానికి మృతదేహాన్ని తీసుకొచ్చారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, అభిమానులు, రాజకీయ నాయకులు నివాళులర్పించారు. రాజమల్లు కొడుకు దుబాయ్‌లో ఉన్నందున రాత్రి వరకు రానుండగా, మంగళవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబసభ్యులు తెలిపారు.

రాజకీయాల్లో తనదైన ముద్ర

ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో రాజమల్లు బడుగు బలహీన వర్గాల నుంచి తనదైన శైలిలో ప్రత్యేక ముద్రను వేసుకున్నారు. సుల్తానాబాద్‌లో గ్రామ పంచాయతీలో కారోబార్‌గా పనిచేసిన ఆయన, అంచెలంచెలుగా ఎదిగారు. ఎన్టీఆర్ అభిమాన సంఘం ప్రారంభించి రాజకీయ జీవితంలో అడుగు పెట్టారు. 1981లో గ్రామ సర్పంచ్‌గా, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా, 1984లో ఎంపీపీగా పనిచేశారు. 1983లో టీడీపీ టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఓడిపోయారు. 1989లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల మోజార్టీతో ఓడిపోయారు. 1994 ఎన్నికల్లో పెద్దపల్లి అసెంబ్లీ స్థానం నుంచి 45 వేల మెజార్టీతో గెలుపొందారు. 2004 ఎన్నికల్లో టికెట్ రాకపోవడంతో జనతా పార్టీ నుంచి రైతు నాగలి గుర్తుపై పోటీ చేసి ఓడిపోయారు. ఉమ్మడి కరీంనగర్ టీడీపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరి, పెద్దపల్లి అభ్యర్థి విజయరమణారావు గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారు.

వివాహిత ఆత్మహత్య

జూలపల్లి, ఫిబ్రవరి 5: కోనరావుపేట గ్రామానికి చెందిన మల్లారపు అనూష (30) ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు. కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురైన అనూష మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగింది. చికిత్సల కోసం కరీంనగర్‌కు తరలించగా చికిత్సపొందుతూ సోమవారం మృతి చెందింది. మృతురాలికి భర్త, నలుగురు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

జ్వరంతో రైతు మృతి..

కమాన్‌పూర్, ఫిబ్రవరి 5: సద్దిపల్లి గ్రామ పంచాయతీ పరిధి శాలపల్లె గ్రామానికి చెందిన రైతు మాటేటి రమేశ్ (52) సోమవారం తెల్లవారు జామున జ్వరంతో మృతి చెందాడు. కొద్ది ర